1

నవతెలంగాణ

మహబూబ్‌నగర్

గురువారం | జనవరి 02. 2025 | www.navatelangana.com

రామేశ్వరంలో భక్తులు బారులు

నవతెలంగాణ -బాలానగర్



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బుధవారం భక్తులు ఉదయం నుండే దేవాలయాలలో దర్శనార్థం బారులు తిరిగారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మండలం రామేశ్వరం దేవాలయంలో భక్తులు బారులు తీరారు.దేవుని దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. బైకులు కార్ల పూజల కోసం వాహనదారులు నిర్వహించారు.

అడవిలో నిర్మించారు.. గాలికి వదిలేశారు..

- మందుబాబులకు అడ్డగా మారిన డబుల్ బెడ్ రూములు

నవతెలంగాణ -బాలానగర్



బాలానగర్ మండల పరిధిలోని పెద్దాయపల్లి శివారులో గత ప్రభుత్వం నిర్మించిన డబల్‌బెడ్ రూమ్ లో అసంపూర్తిగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించింది. మందు బాబులకు అడ్డగా మారిం దని పెద్దాయపల్లి గ్రామస్తులు తెలిపారు. అంతే కాదు డోర్లు లేవు కిటికీలు లేవు. బెడ్ రూమ్ లో చుట్టుముట్టు కంపచెట్లు చుట్టు ముట్టాయి. ఈ ప్రభుత్వమైనా డబల్ బెడ్ రూమ్ లను పూర్తి చేసి అర్హులకు అందించాలని వారు కోరారు.

బీఆర్‌ఎస్‌కు ఇన్‌చార్జీల కరువు

- స్థానిక సమరానికి బీఆర్‌ఎస్ సై..
- ఇంచార్జీలను ప్రకటించని బీఆర్ఎస్
- సొంత ఎజెండాకే పరిమితం
- విమర్శలకు ప్రతివిమర్శలతోనే సరి






తెలంగాణలో పదేళ్లపాటు ఎదురులేని పాలన సాగించిన బీఆర్ఎస్ నేడు చతికిల పడింది.మరో నెలరోజుల్లో స్థానిక ఎన్నికలు వస్తాయని సంకేతాలు వచ్చినా పార్టీలో అంతర్గత నిర్మాణం చక్కదిద్దడం లేదు. శాసన సభ ఎన్నికలకు ముందు నియోజకవర్గ ఇంచార్జీలను నియమించి ఎన్నికలకు పోయారు.ఎన్నికల్లో గద్వాల,అలంపూర్ తప్ప మిగితా 12 శాసన సభ స్థానాల్లో ఘోర పరాజయ పాలైయ్యారు. తక్కువ ఓట్లతో ఓడిన వారే అధికంగా ఉన్నారు.ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాలలోబీఆర్ఎస్ గట్టి ప్రజాపునాది ఉంది. అయితే వీరిని ఎన్నికల్లో ఓటుగా మార్చుకునే పార్టీ యంత్రాంగం లేదనే విమర్శలు వస్తున్నాయి. నాయకులు మాత్రం ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ కోలుకోలేని పరిస్థితుల్లో ఉంది. గత ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైనా పార్టీని తిరిగి బలోపేతం చేయడంలో అదిష్టానం కృషి చేస్తున్నారు. గత ఎన్నికల్లో జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జీలే బాధ్యత వహిస్తూ..ఎన్నికలకు పోయారు. గత ఎన్నికల్లో పాత వారికే అవకాశం ఇచ్చినందునే ఓడిపోయారనే విమర్శలు వచ్చాయి. దీంతో జిల్లా అధ్యక్షులతో పాటు నియోజకవర్గ ఇంచార్జీలను సైతం మార్పుపై చర్చ జరుగుతోంది.అయితే ఎన్నికలు జరిగి ఏడాది అయినా..ఇంకా నియోజక వర్గాలతో పాటు జిల్లా అధ్యక్షుల నియామకం చేయకపోవడం విడ్డురమం. దీంతో పార్టీ కార్యకర్తల్లోనే తీవ్ర అసంతృప్తి వ్యక్తం కనబడుతుంది. ఇలాగైయితే మనం ఎన్నికల్లో గెలవడం కష్టమని నాయకులు తెలిపారు. మహబూబ్‌నగర్





జిల్లా అధ్యక్షులుగా ఉన్న చర్లకోల లక్ష్మారెడ్డి కొనసాగుతు న్నారు . అ ప్పటో్ల మహబూబ్‌నగర్, జడ్చర్ల దేవరకద్ర నియోజక వర్గాలలో ఓటమి పాలయ్యారు. ఇక నారాయణపేట జిల్లా పరిధిలో మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అధ్యక్షులుగా ఉన్న సమయంలో ఆయనతో పాటు మక్తల్‌లో ఘోర ఓటమి చవిచూశారు.నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్‌విప్ గువ్వల బాలరాజు ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగినా కల్వకుర్తి,అచ్చంపేట, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ నియోజకవర్గాలలో బీఆర్ఎస్ ఓడిపోయింది. ఇక గద్వాలలో గట్టు యాదవ్ అధ్యక్షులుగా ఉండి ఎన్నికలు జరిగితే వనపర్తిలో మాజీ మంత్రి సింగిరెడ్డి నీరంజన్‌రెడ్డి ఘోరంగా ఓటమి పాలయ్యారు.జిల్లా అధ్యక్షులుగా ఉండి ఎన్నికల్లో సరైన పాత్ర పోషించక పోవడం,వ్యక్తిగత వ్యతిరేకత కారణమని పలువురు విమర్శి స్తున్నారు.

నియోజకవర్గాల్లోనూ...అదే పరిస్థితి

జిల్లాలో అనేక ప్రతికూల పరిస్థితుల మద్య శాసన సభ ఎన్నికలు జరిగినా.. నియెజక వర్గ ఇంచార్జీలే బాధ్యత వహించాల్సింది. ముఖ్యంగా ఎన్నికల్లో ఓటమి చవిచూడగానే ప్రక్షాళన చేయాల్సింది. నియోజకవర్గ ఇంచార్జీలను మార్చి కొత్త వారికి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే.. కొన్ని సీట్ల యినా.. గెలిచే అవకాశాలు ఉండేవనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో 14 నియోజకవర్గాలలో 12 స్థానాలలో కాంగ్రెస్ విజయం సాధించింది.ముఖ్యంగా నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులుగా గువ్వల బాలరాజు అచ్చంపేట నియోజక వర్గానికి ఇంచార్జీగా ఉన్నారు. ఇతను చిక్కుడు వంశీకృష్ణ చేతిలో 50 వేల పైచిలుకు ఓట్ల తేడాతో గువ్వల ఓడిపోయిన విషయం అందరికి తెలుసు. ఇదే పరిస్థితి నాగర్ కర్నూల్, మక్తల్ వనపర్తి పరిధిలో నెలకొన్నది. ఇప్పటికైనా నియోజకవర్గాల బాధ్యులను ప్రకటించి పార్టీని చక్కదిద్దితే పూర్వ వైభవం వస్తోందని పార్టీ శ్రేణులు అంటున్నారు.. నిజయోకవర్గంలో పోటీదారులు అధికంగానే ఉన్నారు. వీరిని గుర్తించి బాద్యతలను అప్పగించాలని కొరుతున్నారు.

ఒక కల్వకుర్తి నియోజకవర్గంలోనే ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ మాజీ జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్‌కు ఇంచార్జీ బాధ్యతలను అప్పగిస్తే... మంచి ఫలితాలోస్తాయి. ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఉచిత వైద్యం, ఇంటి నిర్మాణం తధితర పనులు నిర్వహిస్తూ...మంచి పేరు తెచ్చుకుంటున్నారు.ఇతనితో పాటు దశరథ్‌నాయక్, పత్యానాయక్, సత్యం, విజితారెడ్డి తధితర వ్యక్తులు ప్రజా అభిమానం కల్గిన వారున్నారు. వీరిలో ఎవరికి అవకాశం కల్పించినా నియోజకవర్గాలలో మంచి ఫలితాలు వస్తాయని పలువురు అంటున్నారు.

సౌత్ జోన్ యూనివర్సిటీ క్రికెట్ పోటీలకు అద్నానుద్దీన్ ఎంపిక

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మద్రాస్ యూనివర్సిటీలో ఈనెల రెండో వారంలో నిర్వహించే సౌత్‌జోన్ ఆలిండియా యూనివర్సిటీ క్రికెట్ పోటీలకు జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల విద్యార్థి ఎండి.అద్నానుద్దీన్ ఎంపికయ్యారు.ఎడమచేతి బ్యాట్స్‌మెన్ అయిన అద్నాన్ క్రికెట్ లో విశేష ప్రతిభ కనబరుస్తున్నాడు. బౌలింగ్, బ్యాటింగ్ లో ఆల్ రౌండర్‌గా రాణిస్తున్నాడు. ఇటీవలే జరిగిన పాలమూరు యూనివర్సిటీ క్రికెట్ ఎంపికల్లో అద్నానుద్దీన్ ప్రతిభచాటి ఆలిండియా పోటీలకు ఎంపికయ్యాడు. అద్నానుద్దీన్ జాతీయ, రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటాడు. పలుసార్లు హెచ్‌సీఏ పోటీల్లో జిల్లాకు ప్రాతినిధ్యం వహించాడు. గత ఏడాది నేపాల్ లో జరిగిన ఖేలో భారత్ యూత్ గేమ్స్ ఇంటర్నేషనల్ సిరీస్ లో పాల్గొన్నాడు.2017-18లో మహారాష్ట్ర నాసిక్ లో జరిగిన అండర్-14 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, 2019-20లో మహబూబ్ నగర్ లో జరిగిన అండర్-19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రికెట్ పోటీల్లో తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు.

21వ నేషనల్ లెవెల్ ఇన్విటేషన్ కరాటే చాంపియన్ షిప్

- బ్రోచర్లను ప్రముఖ సినీ హీరో సుమన్ ఆవిష్కరణ



నవ తెలంగాణ-మహబూబ్ నగర్

జీకే మాస్టర్ షోటోకాన్ కరాటే దూ ఇండియా ఆధ్వర్యంలో వచ్చే నెల 2న జడ్చర్ల పట్టణంలో 21వ నేషనల్ లెవల్ ఇన్విటేషన్ కరాటే చాంపియన్ షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్టు టోర్నీ చీఫ్ ఆర్గనైజర్ అశ్వాక్ తెలిపారు. మంగళవారం హైదరాబాదులో కరాటే చాంపియన్ షిప్‌కు సంబంధించిన బ్రోచర్లను ప్రముఖ సినీ హీరో సుమన్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అశ్వాక్ మాట్లాడుతూ టోర్నమెంట్ ను విజయవంతంగా నిర్వహించాలని నిర్వాహకులు సూచించారు. ఈ టోర్నమెంట్‌లో వివిధ రాష్ట్రాల నుంచి కరాటే విద్యార్థులు హజరౌతున్నట్టు తెలిపారు.టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన వారికి ఓవరాల్ చాంపియన్ షిప్, గ్రాండ్ చాంపియన్ షిప్ ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేస్తామని తెలిపారు.కార్యక్రమంలో జీకే మాస్టర్ షోటోకాన్ ఆల్‌ఇండియా సెక్రెటరీ, సీనియర్ మాస్టర్ ఇలియాజ్ బిన్ సిద్దీఖ్, కరాటే మాస్టర్ వెంకటేష్ పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామికి అభిషేకం

నవతెలంగాణ -జడ్చర్ల



బోరవెల్లి సాయిరాం జడ్చర్ల పట్టణంలోని జగదీశ్వర్ రెడ్డి గురుస్వామి సన్నిధానంలో బోరవెల్లి సాయిరాం 2024 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ 2025 ఆంగ్ల నూతన సంవత్సరానికి స్వాగతం చెబుతూ అయ్యప్ప దీక్షలో అభిషేకం నిర్వహించారు. ఉన్న బోరవెల్లి సాయిరాం జగదీశ్వర్ రెడ్డి గురుస్వామి ఆశీస్సులతో రాము గురు స్వామి, వెంగమాంబ శీను గురుస్వామి నాగసాల రామిరెడ్డి, పురుషోత్తమ రెడ్డి గురుస్వామి అండదండలతో సన్నిధానంలో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామికి అభిషేకం నిర్వహించారు. 2025 సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు.సన్నిధానం స్వాములు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఈ యొక్క అభిషేకం నిర్వహిస్తున్నామని బోరవెల్లి సాయిరాం పేర్కొన్నారు. ఈ యొక్క పూజకార్యక్రమంలో సన్నిధానం స్వాములు కన్నె స్వాములు కత్తి స్వాములు గంట స్వాములు గద స్వాములు గురు స్వాములు పాల్గొన్నారు..

మైసమ్మ దేవాలయ జాతర మహోత్సవాలకు ఆహ్వానం.

నవతెలంగాణ నవాబ్ పేట..




నవాబ్ పేట మండల పరిధిలోని కాకర్ల పహాడ్ సమీపంలో ఉన్న పర్వతాపూర్ మైసమ్మ దేవాలయ జాతర మహోత్సవాలకు ఆలయ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో డీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధుశ్యంత్ రెడ్డికి ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆలయ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని జాతర మహోత్సవాలకు ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డితో పాటు హాజరు అవుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి మధన్ ఈశ్వర్ రెడ్డి గ్రామ పెద్దలు నారాయణరెడ్డి, బక్క బాలయ్య, మైనోద్దీన్,డైరెక్టర్ లు సిబ్బంది గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ మాల దినోత్సవం

నవతెలంగాణ- మహబూబ్‌నగర్

మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కానుగడ్డ యాదయ్య ఆధ్వర్యంలో భీమా కోరేగావ్ శౌర్య దివాస్ 207 వ దినోత్సవ సందర్భంగా భారత జాతీయ మాల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. భీమ కోరేగావ్ స్తూపానికి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. 1818 జనవరి 1న కేవలం 500 మాల సైనికులు 28 వేల పీష్వా సైనికులను ఓడించిన రోజు దీనికి గుర్తుగా సింధూ నది ఒడ్డున బ్రిటిష్ వారు బీమా కోరేగావ్ స్థూపాన్ని నిర్మించారు. అప్పటినుండి మహారాష్ట్ర ప్రభుత్వం వారు ఘనంగా నివాళులర్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాడం బాలరాజ్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎడ్ల కృష్ణయ్య రాష్ట్ర కార్యదర్శి మిటమిదీ బాలరాజ్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్యాగరి చెన్నయ్య ,మాల మహానాడు ఉద్యోగుల సంఘంఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కౌరెంట్ యాదయ్య , మాల మహానాడు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డబ్బా రాములు, వైస్ ప్రెసిడెంట్ బ్యాగరి శ్రీనివాసులు ,సహాయ కార్యదర్శి గోకం చెన్నయ్య ,మహబూబ్‌నగర్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ వెంకటరాములు, కార్యదర్శి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

- మహబూబ్‌నగర్ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. రాములు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డి లో జరిగే తెలంగాణ సీపీఐ(ఎం) నాలుగో రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి ఏ రాములు,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లె గోపాల్ పిలుపునిచ్చారు.తెలంగాణ సీపీఐ(ఎం) నాలుగో రాష్ట్ర మహాసభలకు జయప్రదం కోసం సహకరించాలని కోరుతూ హన్వాడ మండలం మునిమోక్ష గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మాస్‌ఫండ్ క్యాంపియన్ నిర్వహించారు.ఈ మాస్‌ఫండ్ కార్యక్రమం సీపీఐ(ఎం) కార్యకర్తలు ఇళ్లిలు తిరుగారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఐ(ఎం) పార్టీ నిరంతరం ప్రజా సమస్యలపై పనిచేస్తుందన్నారు. కార్మికులు రైతులు, వ్యవసాయ కూలీలు, విద్యార్థులు యువకులు, సామాజిక అంశాలపై నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం, పేదలు కష్టజీవుల సమస్యలను పరిష్కరించకుండా, కులం, మతం పేరుతో ప్రజల మధ్య చీలికలు తీసుకొస్తు ందన్నారు.మరోవైపు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, రైతు రుణమాఫీ రైతు భరోసా సమస్యలు పరిష్కరించడం లేదన్నారు.కావున రా బోయే కాలంలో ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేయడానికి సంగారెడ్డి మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ మహాసభల జయప్రదం కోసం ప్రజలు సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ తోచిన సహాయం అందించారని వారు తెలిపారు.ఈ సందర్భంగా 47 వేల రూపాయలు ఇంటింటి ప్రచారం సందర్భంగా వచ్చాయని తెలిపారు.ఈ మాస్ క్యాంపెయన్ లో పార్టీ మండల కార్యదర్శి ఏ లక్ష్మయ్య, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ప్రశాంత్, మండల కమిటీ సభ్యులు, టంకరాములు, తిరుమలగిరి రాములు, నాయకులు, బాలయ్య, శ్రీకాంత్, వెంకటయ్య, పాండు, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై యూటీఎఫ్ నిరంతరం పనిచేస్తాం

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు ఆర్. నరసింహులు



నవతెలంగాణ- మిడ్జిల్

ఉపాధ్యాయ సమస్యల కోసం నిరంతరం పనిచేస్తానని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు ఆర్. నరసింహులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లా డుతూ నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఆరో మహాసభల్లో మహబూబ్ నగర్ జిల్లా మిడ్జిల్ మండలం నుంచి రాష్ట్ర కమిటీ లోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. మండల అధ్యక్షులుగా,జిల్లా ఉపాధ్యక్షులుగా ఇప్పుడు రాష్ట్ర కమిటీలో తీసుకోవడంతో ఇంకా బాధ్యత పెరిగిన ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయ సంఘం ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని తెలిపారు.సంఘ నిర్మాణానికి మరింత పటిష్టంగా పనిచేస్తానని చెప్పారు.

అదేవిధంగా పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచేదానికి, నాణ్యమైన విద్యను అందించడానికి, తాను దృష్టి పెడతానని,విద్యారంగ సమస్యలు, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. విద్య రంగానికి రాష్ట్ర బడ్జెట్లో 15 శాతం నిధులు కేటాయించాలని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. అందుకు నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఎంపిక పట్ల హర్షం వ్యక్తం

యూటీఎఫ్ రాష్ట్ర కమిటీలోకి ఆర్ నర్సింలు తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని యూటీఎఫ్ మండల నాయకులు అన్నారు. యూటీఎఫ్ మండల అధ్యక్షులు వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి రమేష్ మండల కమిటీ సభ్యులు లక్ష్మయ్య, రవికుమార్, జానకమ్మ, ప్రభావతి, బాలరాజ్, బసయ్య, కోటియా నాయక్, అనంతరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.మండల అధ్యక్షుడు నుంచి జిల్లా ఉపాధ్యక్షుడిగా రాష్ట్ర కమిటీలోకి మిడ్జిల్ ఉపాధ్యాయ సంఘం నుంచి ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యలను ప్రభుత్వం తీసుకెళ్లి సంఘ బలోపేతానికి కృషి చేయాలని వారు కోరారు.

భక్తి ముసుగులో బడి పంతులుపై మూకదాడి

- విద్యార్థి మోకాలును టీచర్‌తో మొక్కించడం హిందూ ధర్మామా ?
- దళిత సంఘాల నాయకులు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్



భక్తి ముసుగులో బడిపంతులు పై ముఖ దాడి చేసిన హిందుత్వ గుండాల దాడిని అందరూ ఖండించాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.బుధవారం దళిత ప్రధానోపాధ్యాయుడిపై దౌర్జన్యం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్, బహుజన మహనీయుల శోభ యాత్ర, ఎమ్మార్పీఎస్ ఆర్ఆర్, సంఘాల ఆధ్వర్యంలో పాత పాలమూరులోని జైభీమ్ చౌరస్తా వద్ద ధర్నా చేశారు.. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం కురుమయ్య, ఎమ్మార్పీఎస్ ఆర్ఆర్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరెడ్డి పరమేశ్వర, బహుజన మహనీయుల శోభయాత్ర, జిల్లా అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల దళిత గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కే రాములు అయ్యప్ప మాల వేసుకున్న ఎనిమిదో తరగతి విద్యార్థికి మోకాళ్లు తాకిందనే నెపంతో విధి నిర్వహణలో ఉన్న దళిత ప్రధానోపాధ్యాయుడుపై 50 మంది మతోన్మాద దుండగులు మూక దాడి చేయడం కిరాతక చర్య అని తక్షణమే పాఠశాలపై ప్రధానోపాధ్యాయుడిపై దౌర్జన్యానికి పాల్పడిన దుండగులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. డిసెంబర్ 21న పాఠశాల ఆవరణలో విద్యార్థులందరినీ కూర్చోబెట్టి పాఠ్యాంశం బోధిస్తున్న సందర్భంలో విద్యార్థిని నిలబెడుతున్నప్పుడు 8వ తరగతి చదువుతున్న అరుణ్ అనే విద్యార్థి అయ్యప్ప మాల వేసుకుని కూర్చున్నాడు. అతనికి మోకాలు తాకడంతో అయ్యప్ప స్వామి మాల వేసుకున్న వారికి విద్యార్థి సమాచారం అందించడంతో డిసెంబర్ 23న పాఠశాల పైకి ఒకేసారి అయ్యప్ప మాలలు వేసుకుని మరి కొంత మంది సివిల్ డ్రెస్ లో ఉన్నటువంటి మొత్తం 50 మంది జైశ్రీరామ్ జై అయ్యప్ప అనుకుంటూ ప్రదానోపాధ్యాయుడు పై దౌర్జన్యానికి పాల్పడ్డారని చెప్పారు. పాఠశాల ఉపాధ్యాయులు ఎంత మేరకు నచ్చ చెప్పిన వినకుండా సభ్య సమాజం తలదించుకునేలా ప్రధాన ఉపాధ్యాయుడుచే విద్యార్థి కాళ్లు మొక్కించారని ఆవేదన వ్యక్తం చేశారు.విధి నిర్వహణలో ఉన్న దళిత ప్రధానోపాధ్యాయుడిపై ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై వీడియో ఫుటేజ్ ఆధారంగా తక్షణమే వారి పై ఎస్సీ ,ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు ఈ ధర్నాలో కేవీపీఎస్ టౌన్ కార్యదర్శి ఆదివిష్ణు,నాయకులు వేణు, శ్రీను దళిత నాయకులు రాజు, గిరి, నాగరాజు,తిరుమలేశు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జిఎంఆర్‌కు సన్మానం

నవతెలంగాణ - మదనాపురం



దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి మధు సూదన్ రెడ్డిని మదనాపురం మండల కాంగ్రెస్ నాయకులు వడ్డె రాములు బుధవారం హైదరా బాదులోని జిఎంఆర్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సత్కరి ంచారు. అనంతరం తిరుమల తిరుపతి నుండి తెచ్చిన వెంకటేశ్వర స్వామి బహుమానాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు హనుమాన్ రావ్, కొండన్న పాల్గొన్నారు.

రావులను పరామర్శించిన రాచాల

నవతెలంగాణ వనపర్తి



వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు రావుల సురేంద్రనాథ్ రెడ్డి ఇటీవలే అనారోగ్యానికి గురై గుండెకు స్టంట్స్ వేసుకుని ఆసుపత్రి నుంచి డిచ్ఛార్జ్ అయ్యారు.ఈ విషయం తెలుసుకున్న బీసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ బుధవారం కానాయపల్లి గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. పరామర్శించిన వారిలో బీసి పొలిటికల్ జెఏసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, మహమ్మద్ తదితరులు ఉన్నారు.

నేడు ఛలో మున్సిపాలిటీ

- సీపీఐ ఎంఎల్ (మాస్ లైన్)



నవతెలంగాణ- ఆత్మకూరు

నేడు ఛలో మున్సిపాలిటీ జయప్రదం చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. సిలిండర్ సబ్సిడీ, విద్యుత్ జీరో బిల్లు చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో అమరచింత పట్టణంలో లబ్ధిదారుల దగ్గరికి వెళ్లి సమస్య పరిష్కారానికి చలో మున్సిపల్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గ్యాస్ సిలిండర్ సబ్సిడీ విద్యుత్ జీరో బిల్లు అమలు చాలామంది లబ్ధిదారులకు ఇవి చేరటం లేదన్నారు. ఇవి అమలు కావడం కోసం నేడు అనగా 2 జనవరి 2024 చలో మున్సిపల్ కార్యక్రమం ఉందన్నారు. కనుక లబ్ధిదారులందరూ మీ ఆధార్ కార్డు, రేషన్ కార్డు ,బ్యాంక్ అకౌంట్ ,సిలిండర్ బుక్ జిరాక్స్ తీసుకొని ఉదయం 10 గంటలకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయం దగ్గరికి చేరుకోగలరని విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ప్రసాద్ ,మండల కార్యదర్శి రాజన్న ,మండల నాయకులు ,భక్తి కురుమన్న సామేలు, మసలమాని రాంచందర్ ,జిలాని, ప్రేమరత్నం, తదితరులు పాల్గొన్నారు.

ప్రసన్నకు ఘన నివాళి



నవతెలంగాణ వనపర్తి

వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ శివన్న సతీమణి కీర్తిశేషులు గౌరక్కగారి ప్రసన్న దశదినకర్మ కార్యక్రమంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని ఘనంగా నివాళు లర్పించారు.వారి గృహంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.మాజీ మంత్రి వెంట సింగిల్ విండో అధ్యక్షులు వెంకటరావు, రఘువర్ధన్ రెడ్డి,జిల్లా గొర్ల కాపారుల సంఘం అధ్యక్షులు కురుమూర్తి, వనపర్తి మండల అధ్యక్షులు కె మాణిక్యం శేఖర్ నాయక్



ధర్మ నాయక్, జాత్య నాయక్, నాయకులు మాధవరెడ్డి, నరేష్, శంకర్ నాయక్, సంపత్‌కుమార్ రెడ్డి, చిట్యాల రాము,కారణాకర్, రాంచందర్,మనీష్, గ్రామాధ్యక్షులువెంకటేష్,గోవిందా రాజు,నక్కరాములు,మొగులయ్య,తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు ఆలయంలో భక్తుల బారులు



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో బుధవారం నూతన సంవత్సర సందర్భంగా వివిధ దేవాలయాలకు భక్తులు బారులు తీరారు.పట్టణంలోని శిరిడి సాయిబాబా దేవాలయం నందు నిర్వాహకులు ప్రత్యేక అలంకరణ చేశారు. దేవాలయ సమీపంలో మిఠాయి దుకాణాలు ఏర్పాటు చేయడంతో జాతర వాతావరణం నెలకొన్నది.అదేవిధంగా సాయిబాబాన దర్శించినందుకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దేవాలయ కార్యదర్శి ప్రభాకర్ రావు పర్యవేక్షించారు. నూతన సంవత్సరం కావడంతో దర్శనానికి ప్రజలు బారులు తీరారు. అదేవిధంగా ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ నిర్వాహకులు మొగిలి శ్రీధర్ గౌడ్, గాడి లక్ష్మీ నారాయణ పర్యవేక్షించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ -మదనాపురం

మదనాపురం మండలంలో 2025 నూతన సంవత్సర వేడుకలను మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా 2025 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఉత్సవాలను జరుపుకున్నారు. మంగళవారం రాత్రి చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.మరుసటి బుధవారం కేకును కట్ చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.దుప్పల్లిలోని భారతి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ ఖాజా మైనుద్దీన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థి విద్యార్థినీలు 2025 సంవత్సరం సంబరాలు జరిపి స్వీట్లు పంచుకున్నారు.



2025లో ప్రజలందరూ ఆర్థిక అభివృద్ధిని సాధించాలి

- తెలంగాణ రాష్ట్ర ఎంపీల పోరం రాష్ట్ర కన్వీనర్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి
- పార్లమెంటు నియోజకవర్గం ప్రజలందరికీ శుభాకాంక్షలు





నవతెలంగాణ- వనపర్తి

2025 నూతన ఆంగ్ల సంవత్సరంలో పార్లమెంటు నియోజకవర్గం ప్రజలందరూ ఆర్థిక అభివృద్ధిని సాధించాలని తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం రాష్ట్ర కన్వీనర్, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్లు మల్లు రవి ఆకాంక్షించారు.తెలంగాణ రాష్ట్ర, నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులకు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు, మండల పార్టీ అధ్యక్షులకు, గ్రామ పార్టీ అధ్యక్షులకు,బిఎల్ఏలకు, నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఫ్రంట్ లైన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులకు,యువతీ యువకులకు ఉద్యోగులకు కార్మికులకు ప్రజలందరికీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు అందరికీ ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లురవి మాట్లాడుతూ పలు విషయాలను గుర్తు చేశారు. 2025 నూతన సంవత్సరాన్ని పురస్కరి ంచుకొని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. 2025లో ప్రజలందరూ ఆర్థిక అభివృద్ధిని సాధించి సుఖ, సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధికి 2025 చెరగని ముద్రగా చరిత్రలో నిలవాలని అన్నారు. నియోజక వర్గంలో అభివృద్ధితో పాటు పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా 2025లో ముందుకు సాగుతామని తెలిపారు. 2025 లో ప్రతి ఒక్కరూ ఆనందంగా జీవించాలని, కోరుతున్నట్లు తెలిపారు. పాత వ్యసనాలను విడిచిపెట్టి నూతన ఆశయాలు లక్ష్యాలతో నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టాలన్నారు. అప్పుడే జీవితంలో వెలుగులు పూస్తాయన్నారు. ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో అంతా భాగస్వాములు కావాలని సూచించారు. సంతోషమైన జీవితం వేరు అర్థవంతమైన జీవితం వేరని ఈ సందర్భంగా గుర్తు చేశారు. క్షణికమైన సంతోషం కోసం అర్థవంతమైన జీవితాన్ని ఆగం చేసుకోవద్దని యువతకు సూచించారు. క్షణికమైన సంతోషం కోసం డ్రగ్స్ బారిన పడుద్దన్నారు. దుర్మార్గమైన డ్రగ్స్ ను ధ్వంసం చేద్దాం..ఆరోగ్య తెలంగాణను నిర్మించుకుందామని పిలుపునిచ్చారు. విలువలతో కూడుకున్న జీవితాన్ని డ్రగ్స్ రహిత తెలంగాణ రాష్ట్రం కోసం అందరం ప్రతిన భూను దాంమన్నారు. 2025 సంవత్సరం నుంచి నిరంతరంగా.. నాగర్. కర్నూల్ పార్లమెంటులో నియోజకవర్గంలో ఎం ఎస్ ఎం ఈ రుణమేళ్లా ద్వారా చిన్న, మధ్య, పెద్ద, తరహా పరిశ్రమలను నెలకొల్పుకొని ఆర్థిక తోడ్పాటు చేసుకోవా లన్నారు. ఉద్యోగమేళాలను సద్వినియోగం చేసుకొని నిరుద్యోగ వ్యవస్థను లేకుండా చేయాలని పిలుపునిచ్చారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను నాగర్ కర్నూల్ లో ప్రారంభించమన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా స్వయం ఉపాధి కల్పించాలన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో రైల్వే మార్గానికి సంబంధించి సర్వే పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు.అందరి ఆదరణ అభిమానాలు ఎప్పటికీ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో నాగర్కర్నూల్ పార్లమెంటు అభివృద్ధికై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ ఇన్చార్జిల సహకారంతో మీ అందరి దీవెనలతో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.

రాములు పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

-కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి డి రాధాకృష్ణ



నవతెలంగాణ -వీపనగండ్ల

ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాములు పై దాడి చేసిన దుండగులను కఠినంగా కఠినంగా శిక్షించాలని టీవీఎస్ జిల్లా టీవీఎస్ జిల్లా కార్యదర్శి కృ డి ,రాధాకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని మహనీయుల విగ్రహాల ముందు రాములు పై దాడి నీ ఖండిస్తూ నిరసనగా కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి డి రాధాకృష్ణ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు రాములు దళితుడిపై భక్తి ముసుగులో దాడి చేసి కాళ్ల మొక్కించడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని అన్నారు. పాఠశాలకు అయ్యప్ప మాలతో వచ్చిన విద్యార్థిని లెక్కలు అడగగా చెప్పకపోవడంతో, అందరి విద్యార్థులతో సమానంగా కాసేపు నిలబెట్టడం జరిగింది. ఇంటికి వెళ్ళిన విద్యార్థి తల్లిదండ్రులకు విషయం చెప్పడంతో మరుసటి రోజు పాఠశాలకు చేరుకున్న విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు, అయ్యప్ప మాల భక్తులు ప్రధానోపాధ్యాయుడుతో దురుసుగా మాట్లాడి దాడి చేసి ఆ విద్యార్థి కాళ్ల మొక్కకపోతే పరిమాణాలు వేరే ఉంటాయని బెదిరించి మొక్కించారు అన్నారు.

బావి భారత పౌరులను తీర్చి దిద్దే ఉపాధ్యాయులకు రక్షణ లేకపోతే ఎలా బోధన కొనసాగిస్తారని అన్నారు దేశంలో మతోన్మాద శక్తులు ఆగడాలు పెరిగి పోతున్న పట్టించుకోవడం లేదన్నారు మతోన్మాద శక్తుల ఆగడాలు ఇలాగే పెరిగిపోతే రాజ్యాంగానికి ప్రమాదం ముంచుకొస్తుందన్నారు దేశంలోని అభ్యుద వాదులు, సామాజిక శక్తులు, అందరూ ఐక్యంగా ఉద్యమించి ఇలాంటి సంఘ టనలు జరగకుండా ఆపడానికి ప్రయత్నం చేయా లని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి మురళి, నాయకులు నరసింహ రాముడు వెంకటేష్ సిఐటియు నాయకులు వెంకటేష్ గౌడ్ నవీన్ శేషు ఎస్ఎఫ్ఐ నాయకులు నీలో తప్పల్ , అంబేద్కర్ సంఘం నాయకులు సహదేవుడు పాల్గొన్నారు.

మంత్రి జూపల్లి ని కలిసిన కల్వరాల కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ -వీపనగండ్ల

మండల పరిధిలోని కల్వరాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చక్ర వెంకటేష్, వెంకట రాజయ్య, మాజీ మాజీ వార్డు సభ్యులు రమేష్ గౌడ్, అఖిల్ ,వెంకటస్వామి హైదరాబాదులో రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

3న ఉచిత కంటి పరీక్షా శిబిరం

నవతెలంగాణ- ఆత్మకూరు

అమరచింత పట్టణంలోని దేశాయి మురళీధర్ రెడ్డి ప్రాథమిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి కందూరు రాంరెడ్డి లైన్స్ క్లబ్ ఏనుకొండ మహబూబ్ నగర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో తేదీ 3 జనవరి 2025 శుక్రవారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించనున్నట్టు తెలిపారు. కంటి చూపు బాధితులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. దూరం చూపు దగ్గర చూపు కళ్ళు మసకబారడం లాంటి కంటి చూపు బాధితులు కంటి సమస్యలపై ఇబ్బందులు పడుతున్న వారికి కందూరు రాంరెడ్డి లైన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి వారు ఉచిత కంటి ఆపరేషన్ క్యాంపును నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ శిబిరంలో పాల్గొనేవారు ఆధార్ కార్డు రేషన్ కార్డు తీసుకొని రాగలరని పేర్కొన్నారు. కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం కంటి ఆపరేషన్ కొరకు మహబూబ్ నగర్ బస్సులో తీసుకెళ్లి ఆపరేషన్లు అనంతరం గమ్యస్థానానికి చేరుస్తారన్నారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దేశాయి ప్రకాష్ రెడ్డి సేవాసమితి అధ్యక్షులు తెలిపారు.

రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ధ్యేయం : డీసీసీ ప్రధాన కార్యదర్శి బంగ్లా రవి



నవతెలంగాణ నవాబ్ పేట

రైతును రాజు చేయడం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని డీసీసీ జనరల్ సెక్రటరీ బంగ్లా రవీందర్ రెడ్డి అన్నారు.నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డీసీసీ ప్రధాన కార్యదర్శి బంగ్లా రవి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత ప్రజలు సుభిక్షంగా ఉన్నారు అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుకి రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, ఐదు వందలకే గ్యాస్ సబ్సిడీ , రెండు వందల యూనిట్ల విద్యుత్ సరఫరా వరి ధాన్యం 500వందల రూపాయలు బోనస్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల స్థలాలను పరిశీలించిన తర్వాత వెంటనే లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయల అంచనాలతో నిర్మాణం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మంజూరు చేయాలని ప్రతిపాదనలు సిద్ధంగా ఉందని అన్నారు.ఇలా ఎన్నో రకాలుగా హామీలను అమలు చేస్తూ అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన కాంగ్రెస్ పార్టీకి ఎనలేని ఆదరణ లభించింది అని వచ్చే నాలుగు ఏళ్ల పాటు మరింత అభివృద్ధి సంక్షేమ పథకాల వినియోగంపై ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.మంచి శుభపరిణామన్ని అన్నారు.పేద బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా ఎదగడానికి ఎంతగానో దోహదపడుతుందని ఆకాంక్షించారు. గత ప్రభుత్వంలో మాటలకే రుణమాఫీ అన్నారే తప్ప ఎక్కడ రైతులను బాగుపరచిన దాఖలాలు లేవని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో మంచి ప్రభుత్వం కొనసాగుతుందని అన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి.



నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూర్ అమరచింత మండల పరిధిలోని వివిధ పట్టణ గ్రామాలలోకల పులియ దాసురులు బుధవారం మక్తల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు ఎమ్మెల్యే శ్రీ వాకిటి శ్రీహరి కలిశారు ఈ సందర్భంగా తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలైనా హెులియ దాసరులకు ప్రభుత్వ పథకాలు అందడం లేదని వారు తెలిపారు. హెూలియా దాసురులకు సాగుభూమి, సొంత ఇల్లు, ప్లాట్లు గాని లేవని తెలిపారు. కుల ధృవీకరణ పత్రాలు ఆర్డీవో నుండి కాకుండా ఎమ్మార్వో ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఆత్మకూరు పట్టణములో హెూలియ దాసరులకు కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ పథకాలు అందించాలని ఇందిరమ్మ ఇళ్లల్లో ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కొండన్న, దామోదర్, హెూలియో దాసుల సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- నూతన సంవత్సరానికి స్వాగతం
- పలు ఆలయాల్లో భక్తుల సందడీ





ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ వీపనగండ్ల.

మండల కేంద్రంతో పాటు గోవర్ధనగిరి, గోపాల్ దీన్నే, కల్వరాల, సంగినేనిపల్లి, తూముకుంట, బొల్లారం పలు గ్రామాలలో యువతీ, యువకులు, విద్యార్థులు, చిన్నారులు, ప్రజలు, పలువురు నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.

ఫోటో, కేక్ కట్ చేస్తున్న యువకులు

నవతెలంగాణ
3
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
గురువారం | జనవరి 02, 2025 | www.navatelangana.com

9న మామిళ్ళపల్లి లక్ష్మీనరసింహస్వామి పాలకమండలి ప్రమాణస్వీకారం

నవతెలంగాణ-ఉప్పునుంతల

మామిళ్ళపల్లి లక్ష్మీనరసింహ స్వామి పాలకమండలి ప్రమాణ స్వీకారం మహోత్సవాన్ని విజయవంతం చేయాలని అచ్చంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. లక్ష్మీనరసింహస్వామి దేవాలయం పాలక మండలి చైర్మన్, పాలక మండల సభ్యుల ప్రమాణ స్వీకారం ఈనెల 9న ఉదయం 11గంటలకు ఉంటుందని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అతి ప్రాచీన పురాతనమైన దేవాలయాల్లో ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్న మామిళ్ళపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి జిల్లాలో ఎమ్మెల్యేలు, ఎంపీ, మంత్రుల సహకారంతో దేవాలయం అభివృద్ధి చేయడానికి తమ వంతుగా కృషి చేస్తానన్నారు. రానున్న రోజుల్లో లక్ష్మీనరసింహస్వామి దేవాలయం అన్ని రకాల వసతులు సదుపాయాలతో కూడిన దేవాలయంగా తీర్చిదిద్దామని తెలిపారు. దేవాలయం కింద పరిధిలో ఉన్నటువంటి భూములను గత ప్రభుత్వ పాలకులు అక్రమంగా పట్టాలు చేశారని, వాటిని స్వాధీనం చేసుకొని దేవాలయ భూములను పకడ్బందీగా రక్షిస్తామని తెలిపారు. యొక్క ప్రమాణ స్వీకార మహోత్సవంలో ప్రజలు అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

- **ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రత్యేక పూజలు..**



ఉప్పునుంతల మండలం మామిళ్ళపల్లిలో లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం స్వామివారిని సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దైవ దర్శనం చేసుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులతో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లమల అచ్చంపేట నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ కొత్త సంవత్సరంలో ప్రజలందరూ కూడా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు. కొత్త సంవత్సరం కొత్త ఆశయాలు లక్ష్యాలతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప్పునుంతల మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం..

నవతెలంగాణ-ఉప్పునుంతల



ఉప్పునుంతల మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన పోలమోని బొందయ్య(55) కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం అచ్చంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. అతనికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారని తెలిపారు. బొందయ్య మృతి చెందిన విషయం తెలుసుకొని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొత్త రవీందర్ రావు కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు, 50 కిలోల బియ్యం, మొహరం గ్రూప్ కమిటీ సభ్యులు రూ.6,500 వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. కుటుంబాన్ని పరామర్శించిన వారిలో కమిటీ సభ్యులు జావీద్, చిల్కేశ్వరం, శ్రీను, మాడుగుల అనిల్, వంగా సాయి, కృష్ణ గౌడ్, తోళ్ళ మధు యాదవ్, నాయకులు శ్రీధర్ రావు, గ్రామా అధ్యక్షులు తోళ్ల గెలువయ్య, స్కైలాబ్, వంగ సాయిబాబు, ఉల్పర నరేందర్ తదితరులు ఉన్నారు.

తల్లిదండ్రుల మృతితో.. అనాధలైన నలుగురు పిల్లలు

నవతెలంగాణ-వెల్దండ



వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన చెట్ల కాశన్న అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఇప్పటికే కాశన్న ఇద్దరు భార్యలు అనారోగ్యంతో మృతి చెందడంతో కాశన్న దంపతుల నలుగురు పిల్లలు అనాధలయ్యారు. తల్లిదండ్రుల మృతితో అనాధలైన పిల్లలను మానవతావాదులు ఆదుకోవాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

నూతన ఉత్తేజంతో ముందుకు సాగాలి..

- **నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జీ ఎలుగొండ మధుసూదన్ రెడ్డి**
- **చెడుకు గుడ్ బై చెప్పి.. మంచికి స్వాగతం పలకాలి**



నవతెలంగాణ-ఊరుకొండ

నూతన సంవత్సరంలో నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలందరూ నూతన ఉత్తేజంతో ముందుకు సాగాలని.. కష్టాల కడలికి దూరంగా సంతోషాల హరివిల్లుకు దగ్గరగా ఉండాలని.. జిల్లాలో ప్రతి ఒక్కరు 2024 సంవత్సరం ముగింపులో చెడుకు గుడ్ బై చెప్పి.. 2025 జనవరి 1 నుంచి మంచికి స్వాగతం పలకాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జీ ఎలుగొండ మధుసూదన్ రెడ్డి కోరారు. బుధవారం మధుసూదన్ రెడ్డి స్వగ్రామమైన ఊరుకొండ మండల పరిధిలోని జగబోయిన్‌పల్లి గ్రామంలో ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా.. చెడును విడిచిపెట్టాలని కోరారు. యువత మత్తు పదార్థాలకు, మద్యానికి దూరంగా ఉండాలని.. మంచి అలవాట్లను దినచర్యగా మార్చుకోవాలని ఆయన అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని అన్ని మండలాల ప్రజలు నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవనం సాగించాలని ఆయన మనస్ఫూర్తిగా కోరారు. యువత తమ బంగారు భవిష్యత్తును అల్ప సంతోషాల కోసం దూరం చేసుకోవద్దని.. దృఢమైన లక్ష్యంతో పట్టు విడువని విక్రమార్కుడిలా ముందుకు సాగాలని ఆయన కోరారు. నేటి సమాజంలో బ్రతుకు బండిని ముందుకు నడపాలంటే యువత ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. జిల్లాలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని పేర్కొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్త పాడే మోసిన సుంకిరెడ్డి



నవతెలంగాణ-వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని రావి చెట్టు భావితండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు కిమ్యా నాయక్ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. తెలంగాణ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ సీఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి బుధవారం అంత్యక్రియలలో పాల్గొని కీమ్యా నాయక్ పాడెను మోశారు. కార్యకర్తలతో కలిసి అంత్యక్రియలో పాల్గొని కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచారు. అంతకుముందు కిమ్యా నాయక్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ ఐక్యత ఫౌండేషన్ కిమ్యా నాయక్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి సీనియర్ నాయకుల మృతి తీరని లోటని ఆయన అన్నారు. ఆయన వెంట ఐక్యత ఫౌండేషన్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీలో..

అచ్చంపేట ఉపాధ్యాయులకు స్థానం

నవతెలంగాణ-అచ్చంపేట



డిసెంబర్ 28, 29, 30 తేదీలలో నల్లగొండలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు.రాష్ట్ర కమిటీలో అచ్చంపేటకు చెందిన ఉపాధ్యాయులు రాములు, లలితా బాయ్, రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు. టీఎస్ యూటీఎఫ్, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ (కుటుంబ సంక్షేమ నిధి) రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా బాబురావు ఎన్నికయ్యారు. రాష్ట్ర కమిటీలో అచ్చంపేట ఉపాధ్యాయులకు అవకాశం కల్పించడం పట్ల మండల కమిటీ హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

ఆనందోత్సవాలతో..

ఆంగ్ల సంవత్సర వేడుకలు

- **భక్తులతో కిక్కిరిసిన దేవాలయాలు**





నవతెలంగాణ-ఊరుకొండ

ఊరుకొండ మండల కేంద్రంలో పాటు అన్ని గ్రామాల ప్రజలు ఆంగ్ల సంవత్సరాది వేడుకలు ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. బుధవారం ఊరుకొండ మండలంలోని ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వమి దేవాలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. దీంతో ఆలయాలతోపాటు క్రైస్తవ మందిరాలు కూడా భక్తులతో కిక్కిరిశాయి. ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు నూతన సంవత్సరం సందర్భంగా కేకులు కట్ చేసి.. స్వీట్లు పంచి పెట్టారు. క్రైస్తవ సోదరులు డిసెంబర్ 31 రాత్రి నుంచి ప్రార్థన మందిరాలు ప్రత్యేక ప్రార్థనలు చేసి.. అర్ధరాత్రి దాటిన తర్వాత నూతన సంవత్సర శుభాకాంక్షలను ఒకరికి ఒకరు తెలుపుకున్నారు. గత సంవత్సరం అన్ని విధాలుగా కాచి కాపాడిన దేవుడు.. ఈ నూతన సంవత్సరంలో కూడా తమ జీవితాల్లో కొత్త వెలుగు నింపాలని ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువతి యువకులు, చిన్నారులున్నారు.

బిజినేపల్లి : మండల కేంద్రంలోని వివిధ గుళ్లలో నూతన సంవత్సర వేడుకలను మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరంలో నూతన విధానాలతో మంచి మనసుతో మంచి ఆలోచనతో జీవించాలని తమ కుటుంబాలను ఇరుగుపొరుగు వాళ్లను మంచిగా ఉండాలని దేవుని ప్రార్థించారు. మండలంలో ఉన్నటువంటి పుణ్యక్షేత్రాలను వట్టెం వెంకటేశ్వర స్వామి ఆలయంలో, పాలెం ఆలయంలో భక్తుల రద్దీ విపరీతంగా ఉండడంతో మండల ప్రజలు ఈ నూతన సంవత్సరం అందరికీ మంచి జరగాలని దేవుని యొక్క దీవెనలు ఉండాలని ప్రార్థనలు చేస్తున్నట్లు తెలియజేశారు.

వెల్దండ : మండల పరిధిలోని గుండాల అంబా రామలింగేశ్వర స్వామి ఆలయంలో బుధవారం నూతన సంవత్సర సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని ఆ గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున ఉదయం నుండే ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన సంవత్సరంలో శుభం కలగాలంటూ మొక్కుకున్నారు.

తిమ్మాజిపేట : మండలంలో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సర సందర్భంగా దేవాలయాలు, చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు, పూజలు చేశారు. అలాగే మండలంలో పలు గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను మంగళవారం అర్ధరాత్రి వరకు ప్రధాన వీధులలో కేక్ కట్ చేసి నూతన సంవత్సరాన్ని ఆహ్వానించారు. బుధవారం ఉదయం గ్రామాల్లో ఉన్న ఆలయాలు, చర్చీలకు ప్రజలు తరలి వెళ్లి పూజలు, ప్రార్థనలు చేశారు. మండల కేంద్రంలో ఉన్న హోలీషాలేం చర్చికి అధిక సంఖ్యలో ప్రజలు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక సంగం పాస్టర్ పరంజ్యోతి భక్తులకు నూతన సంవత్సర ప్రత్యేక సందేశం అందించారు.





హాస్టల్ సమస్యలను పరిష్కరించాలి

- **బీసీ జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్**

నవతెలంగాణ-బిజినేపల్లి

సంక్షేమ హాస్టల్‌లోని సమస్యలు పరిష్కరించాలని బీసీ జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని పాలెం గ్రామంలోని బీసీ బాలుర(ఏ, బీ), ఎస్సీ హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం బీసీ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రహరి నిర్మాణం లేకపోవడం వలన విష పురుగులు సంచరిస్తున్నాయని, విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారన్నారు. బీసీ హాస్టల్ గదులలో స్లాబు పెచ్చులు ఊడుతున్నాయని, వర్షం వస్తే గదులు కురుస్తున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. 110 మంది విద్యార్థులకు సరిపోవును మరుగుదొడ్లు లేవని, ఉన్నవి నిరుపయోగంగా ఉండడం వల్ల విద్యార్థులు కాలకృత్యాలు తీర్చుకోవడానికి పంట పొలాలలోకి వెళుతున్నారని తెలిపారు. బీసీ వెల్ఫేర్, ఆఫీసర్లు, స్థానిక శాసనసభ్యులు హాస్టల్ భవనాన్ని పరిశీలించి, ఆధునాతన హంగులతో నూతన హాస్టల్ భవనాన్ని నిర్మించి మౌలిక



వసతులు కల్పించి, సమస్యలను పరిష్కరించాలని కోరారు. మూడు నుంచి 7వ తరగతి విద్యార్థులకు కాస్మోటిక్ బిల్లు 150 రూపాయలు, ఎనిమిదో తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు 200 రూపాయలు చెల్లించడం సబబు కాదన్నారు. ప్రస్తుతం మార్కెట్ ధరలకు అనుగుణంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు ఒక్కొక్కరికి ప్రతినెల కాస్మోటిక్ బిల్లు వేయి రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జాగృతి సేన నాయకులు వెంకటేష్, అజయ్, శివ, పుష్పదత్తు, విష్ణు, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మారుమ్రోగిన అయ్యప్ప నామస్మరణ



నవతెలంగాణ-బిజినేయపల్లి

మండల కేంద్రంలోని అనందగిరి కొండపై వెలిసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం అయ్యప్ప మాలధారణ స్వాములు పులేందర్ రెడ్డి, తుమ్మల సురేందర్, ఇండ్ల శ్రీను, కుమ్మరి శ్రీను, లగిశెట్టి చంటి, గుబ్బ రవి, తుమ్మల వెంకటయ్య, కుమ్మరి రాజు మహాపడి పూజోత్సవాన్ని గురుస్వామి రఘునాథ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహాపడి పూజోత్సవానికి వేలాదిగా హాజరైన భక్తులు అయ్యప్ప స్వామి నామస్మరణతో ఆనందగిరి కొండ మారుమ్రోగింది. స్వామి ఉత్సవ విగ్రహానికి పంచామృతాలతో అభిషేకాలు కన్నుల పండువగా చేశారు. ఈ సందర్భంగా స్వామి వారికి భక్తులు చేసిన కనకాభిషేకాని భక్తుడు. చీర్దం బాల స్వామి రూ.1.60 లక్షలకు దక్కించుకున్నారు. అలాగే ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించిన పలువురు దాతలను పూలదండలు, శాలువాలతో సన్మానించారు. వచ్చే ఏడాది అయ్యప్ప స్వామి పుష్కర ఉత్సవాలను శమరిమలలో అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహానికి మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు పుర వీధుల్లో ఊరేగింపు, నది స్నానం వంటి ప్రత్యేక పూజలు పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు గురుస్వామి పులేందర్ రెడ్డి భక్తులకు వివరించారు. ప్రతియేటా మహా పడిపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని, శబరిమలలో స్వామివారికి ఏవిధంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారో అదేతరహాలో ఆలయంలో చేపపడుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం 18 కలశాలతో ప్రత్యేక పూజలు చేసేందుకు భక్తులు వేలంలో కళశాలను దక్కించుకొని స్వామికి అభిషేకాలు చేశారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత అన్నదాన వితరణ నాయినోళ్ళ బాలరాజు, సుధా పరిమళ్ల దంపతులు చేశారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు నందకిశోర్ రెడ్డి, సింగర్ ప్రకాశ్, డాక్టర్ శ్రీకాంత్, మధుసుధన్ రెడ్డి, మహేష్ నాయక్, తిరుపతయ్య, శేఖర్, అనంతరెడ్డి, ప్రవీణ్, కంపిండ్ల శ్రీను, నరసింహులయ్య ఉన్నారు.

కేజీబీవీలో బాలికలకు దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-తిమ్మాజిపేట

మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో బాలికలకు బీఆర్ఎస్ నాయకులు దుప్పట్లను పంపిణీ చేశారు. మాజీ మంత్రి హరీష్ రావు పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి సూచన మేరకు నూతన సంవత్సరం వేడుకలకు దూరంగా ఉండి ఆదా చేసిన డబ్బులతో పేద విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయాలని సూచించడంతో పార్టీ నాయకులు డబ్బులు జమ చేసి 230 మంది బాలికలకు దుప్పట్లను అందించారు. ఈ సందర్భంగా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు జోగు ప్రదీప్ మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా హాస్టల్లు ప్రభుత్వ గురుకులాలు కేజీబీవీలో బాలికల విద్యార్థులు వసతులు లేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దాదాపు 50 మందికి పైగా మరణించారని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వసతులు కల్పించినా, నేడు కనీస అవసరాలకు కూడా నోచుకోవడం లేదన్నారు. దీనిని గమనించే బీఆర్ఎస్ నాయకులు హాస్టల్లో సహాయక చర్యలు చేపట్టారని కల్పనకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. ఈ కాలంలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గుర్తించే ప్రభుత్వం ఇకనైనా స్పందించి గురుకులాలు కేజీబీవీలో అన్ని రకాల వసతులు



నాణ్యమైన భోజనం అందించలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సహాయక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వేణుగోపాల్ గౌడ్, రాందేవ్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, జైపాల్ రెడ్డి, హుస్సేని, తారాసింగ్, కొత్త వెంకటేష్, ప్రశాంత్, కాళ్ళ రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

సారు పట్టించుకోండి



నవతెలంగాణ-ఉప్పమంతల

ఉప్పునుంతల మండలం సీబీ తాండ గ్రామంలో సీసీ రోడ్డు పక్కనున్న డ్రైనేజీ కాలువలో మట్టి పేరుకుపోయి అధ్వానంగా మారి రోడ్డుపై మురుగునీరు పారుతుంది. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పాదాచారులు, ద్విచక్ర వాహన దారులు వాపోయారు. సంబంధిత మండల అధికారుల పర్యవేక్షణ క్షేత్ర స్థాయిలో లేనందున ఈ దుర్భరమైన సమస్యలు కొన్ని నెలలుగా ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శి స్పందించి కాలువలోని పేరుకుపోయిన చెత్తను తొలగించి సమస్యను పరిష్కరించేలా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శినీ చరవాణిలో వివరణ కోరగా.. సీబీ తాండ కార్యదర్శి కుటుంబ అనారోగ్య సమస్యతో సెలవుల్లో ఉన్నారు. నేను సీబీ తాండ ఇన్‌చార్జీగా బాధ్యతలు తీసుకొని నాలుగు రోజులు అయ్యిందని ఇన్‌ఛార్జీ పంచాయతీ కార్యదర్శి భాస్కర్ తెలిపారు. గురువారం ఉదయం గ్రామంలోకి వెళ్లి డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను తొలగించేలా చర్యలు తీసుకొని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

విలువలతో కూడిన విద్యను అందించాలి

- **త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి**



నవతెలంగాణ-తెలకపల్లి

విలువలతో కూడిన విద్యను అందించాలని దానికోసం తాము ప్రయత్నం చేస్తున్నామని త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం కొనసాగుతున్న ఉన్న విద్య అంతా కార్పొరేట్ విద్యాని ప్రస్తుత సమాజానికి ఉపయోగపడే విద్య కాదని, విద్య అనేది విలువలతో కూడుకున్నటువంటిదని, విద్యార్థులకు, విలువలు, సంస్కృతి, సాంప్రదాయాలు నేర్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. తమ ట్రస్టు ద్వారా విద్యాసంస్థలను నెలకొల్పి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా ప్రయత్నిస్తున్నామని ఆయన అన్నారు. కార్యక్రమంలో ప్రముఖులు బల్ల శ్రీరాములు, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, బలుస సతీష్, ఎం.నరహరి, గిల్వాచారి ప్రజలు పాల్గొన్నారు.

వైబీఆర్ యువసేన క్యాలెండర్ ఆవిష్కరణ..



నవతెలంగాణ-వెల్దండ

వైబీఆర్ యువసేన క్యాలెండర్‌ను బుధవారం వెల్దండ మాజీ సర్పంచ్ యన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైబీఆర్ యువసేన మండల అధ్యక్షులు యన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యువసేన ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాలు విస్తృత పరుచుతామన్నారు. ఈ కార్యక్రమంలో తాటికొండ కృష్ణారెడ్డి, క్యాసారపు వెంకటయ్య, కృష్ణ ముదిరాజ్, రషీద్, ఎర్ర శ్రీను ముదిరాజు, పుల్లయ్య, రంగయ్య, శ్రీశైలం, కృపానందం, రామాచారి, మదన్ గౌడ్, నాగరాజు, యువసేన ఉపాధ్యక్షులు నవీన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, బద్రి, శ్రీను, శివకుమార్, కలీం, తిరుపతి, రఘు గౌడు, సమీర్ బాబా, యాదగిరి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

సొంత ఖర్చులతో డ్రైనేజీ మరమ్మతు పనులు..



నవతెలంగాణ-వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామంలో నీ మూడవ వార్డులో ఊరబ్బాయి సమీపంలో ప్రధాన రోడ్డుపై మురుగు కాలువతో గ్రామ ప్రజల పడుతున్న ఇబ్బందుల దృశ్య గ్రామానికి చెందిన మొక్తాల రమేష్ అనే యువ నాయకుడు బుధవారం సొంత ఖర్చులతో మరమ్మత్తు పనులు చేయించారు. డ్రైనేజీ మరమ్మతుతో ఇబ్బందులు పడుతున్నట్లు కాలనీవాసులు రమేష్ దృష్టికి తీసుకుపోగా కాలనీవాసుల అభీష్టం మేరకు మురుగు కాలువ మరమ్మత్తు పనులు చేయించి ప్రజలకు మురుగు నుంచి విముక్తి కల్పించారు. మురుగు కాలువ ఇబ్బందుల నుంచి విముక్తి కల్పించిన ముక్తాల రమేష్‌కు గ్రామస్తులు, కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ భవిష్యత్తులో గ్రామంలో సమస్యల పట్ల అప్రమత్తంగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శానమోని కృష్ణయ్య, బాబా, మల్లప్ప, గుంటి శ్రీను, నర్సింహ, రాజబాబు, కిషోర్‌రెడ్డి, రాజురెడ్డి, శివరాజు, రమేష్‌గౌడ్, గోపాల్, జానయ్య, హరికృష్ణ, సర్వేశ్, కిషోర్, మహేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి : సీఐటీయూ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

సివిల్ సప్లై హమాలి కార్మికుల కు ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులోని స్టాక్ పాయింట్ వద్ద సివిల్ సప్లై హమాలీ కార్మికుల నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పౌర సరఫరా సంస్థలో పని చేస్తున్న సివిల్ సప్లై హమాలీ కార్మికుల ఎగుమతి, దిగుమతి రేట్ల ఒప్పందం 2023 డిసెంబర్‌తో ముగిసిందని, నూతన రేట్ల పెంపుపై కార్మిక సంఘాల సమక్షంలో అధికారులు చర్చలు జరిపి ఎగుమతి, దిగుమతి నూతన రేట్లను ప్రస్తుతం ఉన్న రూ.26 నుంచి 29 కి అనగా 3 రూపాయలు పెంచారని అన్నారు. ఈ పెరిగిన రేట్లను 2024 జనవరి నుంచి అమలు చేస్తామని ఏరియర్స్‌తో సహా చెల్లిస్తామని, మహిళా స్వీపర్ లకు గోదాముల సామర్థ్యాన్ని బట్టి ప్రస్తుతం చెల్లిస్తున్న వేతనాలపై అదనంగా 1000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారని అన్నారు హామీలు ఇచ్చి 3 నెలలు పూర్తి కావోస్తున్న ప్రభుత్వం, అధికార యంత్రాంగం సివిల్ సప్లై హమాలీ కార్మికులకు కనీసం జీవో కూడా జారీ చేయలేదని విమర్శించారు. ప్రస్తుత పోరాటం నూతన రేట్ల గురించి కాదని, గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలనే అమలు చేయమని తాము అడుగుతున్నామని అన్నారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా తక్షణమే జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు సమ్మె కొనసాగిస్తామని అన్నారు. సమ్మె కు రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దతు తెలిపి మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థ లో కీలక పాత్ర పోషిస్తున్న హమాలీ కార్మికులతో ప్రభుత్వం చర్చించి సమస్యలను పరిష్కరించాలని, ఆ దిశగా వారు చేసే ఉద్యమాలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ , సివిల్ సప్లై హమాలీ కార్మికులు శివకృష్ణ, నరేష్, చిన్న హనుమన్న, నల్లన్న, టీ.ఆంజనేయులు, నాగన్న, నందకిషోర్, సహదేవుడు, సాయమ్మ, నవీన్, గోవిందు, రేషన్ డీలర్ల సంఘం కోశాధికారి అబ్దుల్ ఖాదర్ , నాయకులు రంజిత్ , శీను తదితరులు పాల్గొన్నారు.

యాసంగిలో వరిసాగుపైనే.. రైతన్నల ఆసక్తి

- బోనస్‌తో సన్నరకం వరికి పెరిగిన ప్రాధాన్యం



నవ తెలంగాణ - ఊట్కూర్

యాసంగి (రబీ) లో జొన్న, పెసర, ఆముదం పంటల సాగు కన్నా వరి సాగుపైనే రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. ఇందుకు కారణం రాష్ట్ర ప్రభుత్వం బోనస్ అందిస్తుండడంతో వరి సాగులో మార్పు తెచ్చిందని చెప్పవచ్చు. గత సీజన్లో సాగు చేసిన సన్న రకాలకు క్వింటాల్‌కు రూ.500ల చొప్పున బోనస్ ఇవ్వటంతో సీజన్లో కూడా సన్నారకం వరి సాగు చేయాలని రైతులు నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. రైతులు దొడ్డు రకాలు వరిని సాగు చేసేందుకు ఆసక్తి చూయించడంలేదు.యాసంగి పంటకు కూడా బోనస్ వస్తుందని ఆశతో సన్న రకం వరి సాగు చేయడానికి రైతులు సిద్ధమవుతున్నారు. యాసంగి సీజన్‌లో మండల వ్యాప్తంగా దాదాపు జొన్న 650 ఎకరాలు వరి 7000 ఎకరాల లో ఎక్కువ శాతం అన్నపూర్ణ , ఆర్ఎన్ఆర్ రకం వరిసాగు చేస్తున్నట్లు తెలుస్తోంది. బెంగాల్ గ్రామ్ 50 ఎకరాలు , పెసర ఐదు ఎకరాలు, ఆముదాలు 110 ఎకరాలు సాగు అవుతున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. బోనస్ ప్రభావంతో వరి సాగు పెరిగే అవకాశం ఉంది. వరి సాగు అధికంగా ఆర్ఎన్ఆర్, అన్నపూర్ణ విత్తనాలు కొనుగోలు చేసే అవకాశం ఉందని వ్యవసాయశాఖ అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. యా సంగి సీజన్‌కు అవసరమైన ఎరువులు వ్యవసాయ శాఖ అధికారులు అంచ నాలు వేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఉంచు తామని మండల వ్యవసాయ శాఖ అధికారి గణేష్‌రెడ్డి తెలిపారు. ఎరువుల విషయంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా తమవంతు కృషి చేస్తామని అన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండల పరిధిలోని కోటకొండ గ్రామంలో బుధవారం నూతన సంవత్సరం 2025ను పురస్కరించుకొని క్రికెట్ టోర్నమెంట్ ఆటల పోటీలను పీవైఎల్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కాశీనాథ్, మాజీ సర్పంచ్ విజయలక్ష్మి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు యువకులు ఆట పోటీలలో పాల్గొనాలని అన్నారు. ఆటలు ఆడడం వలన శరీరం దృఢంగా ఉంటుందని తెలిపారు. గతంలో విద్యా సంస్థలలో విద్యార్థులకు ఆట పోటీలు నిర్వహించే వారని, ప్రస్తుతం విద్యార్థులకు ఆటలు ఆడించే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇకనైనా పునరాలోచన చేసి విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలకు సమయం కేటాయించాలని కోరారు. చదువుతోపాటు విద్యార్థులకు క్రీడలు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా కోటకొండ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. గెలుపోటములు సహజమని అన్నారు. ఆటల పోటీలలో యువకులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా కార్యదర్శి ప్రతాప్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సాయికుమార్, గౌస్, వెంకటేష్, చెన్నారెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రిని కలిసిన.. కాంగ్రెస్ సీనియర్ నాయకులు



నవతెలంగాణ - ధరూర్

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి డీకే సమరసింహారెడ్డిని కాంగ్రెస్ సీనియర్ నాయకులు డీఆర్ శ్రీధర్, అమరవాయి కృష్ణారెడ్డి బుధవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ మంత్రిని శాలువాతో సన్మానించి, పూలబొకే అందజేశారు. గద్వాల నియో జకవర్గ ప్రజలు అయుఆరోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన.. నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు



నవతెలంగాణ - ధరూర్

ధరూర్ మండల కేంద్రానికి చెందిన నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు మాజీ జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ సరిత తిరుపతయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ బుధవారం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గత బీ,ఆర్,ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని , గత ప్రభుత్వానికి బుద్ధి చెబుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టంకట్టిన ప్రభుత్వానికి అండగా నిలిచి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయడానికి తమవంతు సహకారం కృషి చేస్తామని పార్టీలో చేరిన నాయకులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుర్వ శ్రీనివాసులు అధ్వర్యంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు, జమ్మన్నకుక్కల సవరప్ప, కొండి దర్రెప్ప, జైపాల్ గోవిందు తదితరులు సరిత తిరుపతయ్య సమక్షంలో హైదరాబాద్ లోని వారి స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో .. మధ్యాహ్న భోజనం కలేనా..?

- అర్ధాకలితో విద్యార్థులు
- తినబంధారాలకు అలవాటు పడి అనారోగ్యాల పాలవుతున్న వైనం
- విద్యకు దూరమవుతున్న పెద విద్యార్థులు
- మధ్యాహ్నభోజనం అందించాలని విద్యార్థుల వేడుకోలు

నవతెలంగాణ - మక్తల్

ప్రభుత్వ పాఠశాలల మాదిరిగా ప్రభుత్వ జూనియర్, కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నీటి మూటలుగానే మారింది. ప్రభుత్వాలు మారినప్పటికీ కళాశాలల్లో మధ్యా హ్న భోజన పథకం అమలు నేటికీ కార్యరూపం దాల్చడం లేదు. దీంతో విద్యార్థులు మధ్యాహ్నం పూట భోజనం లేక ఆకలితోను అలమటి స్తున్న పరిస్థితి దాపురించింది. కొందరు విద్యార్థులు ,దూరప్రాంతాల నుంచి విద్యార్థులు ఉదయం 9 గంటలకే ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చేరుకుంటున్న పరిస్థితి. దీంతో ఇళ్లలో టిఫిన్ సిద్ధం కాకపోవడంతో తెచ్చు కోలేకపోతున్నామని విద్యార్థులు పేర్కొంటున్నారు. మధ్యాహ్నం సమయంలో ఆకలి తీర్చుకు నేందుకు కొందరు ఇళ్లనుంచి టిఫిన్లు తీసుకువస్తుండగా, మరికొందరు బేకరీల్లో అల్పాహారం చేస్తున్న పరిస్థితి. ఇంకొందరు మధ్యాహ్నమే ఇళ్లకు వెళ్తున్న సందర్భాలు లేకపోలేదు. దీంతో పాటు వివిధ కారణాలతో ఏటా ప్రభు త్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపో తుందనడంలో అతిశయోక్తిలేదు. మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తే విద్యార్థులకు కొంతమేరకు ఉపయో గకరంగా ఉండనుంది. మక్తల్‌లో రెండు కళాశాలలు ఉన్నాయి. ఈ కళాశాలల్లో ప్రస్తుతం వందలమందికి పైగా



విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్న విషయం విధితమే.

అలాగే జూనియర్, డిగ్రీ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ఎన్నో ఏళ్లుగా విద్యా ర్థులు,వారి తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నా పట్టిం చుకున్న పాపాన పోలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వ ఇంటర్ డిగ్రీ కళాశాలలోనూ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చింది. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలతో పాటు ఐటీఐ చదివే విద్యార్థులకు కూడా ఈ పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ అమలుకు నోచుకోలేదు. దీంతో విద్యా ర్థులు ఆకలితో అలమటిస్తూ పలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెల కొంది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన విద్యా ర్థులే ఎక్కువగా ఉంటారు. ఆర్థికంగా ఉన్న వాళ్లు ప్రైవేట్ కళాశాలలకు వెళుతున్న పరిస్థితి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథ కం అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు దిశగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేయాలని ఆశిద్దాం.

మధ్యాహ్నం చిరుతిండ్లు తింటాం..



నేను అనుగొండ నుంచి 29 కిలోమీటర్ దూరం నుండి వస్తా. జూనియర్ కళాశాలకు వచ్చి చదువుతున్నా. ఉదయం 8 గంటలకే ఇంటినుంచి బయల్దేరుతున్నా. ఉదయం ఇంట్లో భోజనం సిద్ధం కాదు. మధ్యాహ్న సమయంలో ఆకలివేస్తోంది. బిస్కెట్లు తదితర తినుబండరాలు తింటాం. మధ్యాహ్నభోజనంను అమలు చేసేలా చర్యలు తీసుకోవాలి.

- జ్యోతి , ఇంటర్మీడియట్.

విద్యార్థుల ఆకలి తీర్చాలి..



నేను మంథన్‌గౌడ్ నుంచి కళాశాలకు వస్తా. మధ్యాహ్నం ఆకలిగా ఉంటుంది. కొన్నిసార్లు ఇంటి వద్ద ఉదయం భోజనం సిద్ధం కాదు. రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేసి విద్యార్థుల ఆకలి తీర్చాలి.

- శ్రీలత , ఇంటర్మీడియట్.

ప్రభుత్వ కళాశాలలో.. మధ్యాహ్న భోజనం అందించాలి..



నేను మంథన్ గౌడ్ 13 కిలోమీటర్ దూరం నుంచి వస్తా. మధ్యాహ్నం భోజనం అందిస్తే మా లాంటి విద్యార్థులకు బాగుంటది. మధ్యాహ్నం భోజనం లేకపోవడంతో చదువుపై ఏకాగ్ర కోల్పోతున్నాం. కళాశాలలో విద్యార్థులు శాతం పెరుగుతుంది.

- అల్తాఫ్ హుస్సేన్, మంథన్‌గౌడ్.

నేటికీ మట్టిరోడ్లే దిక్కు..!

- ఇబ్బందుల్లో ఆయా గ్రామాల ప్రజలు
- పట్టించుకోని పాలకులు,అధికారులు
- బీటీరోడ్డు వేయాలని వేడుకోలు

నవ తెలంగాణ - ఊట్కూర్

గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఒకపక్క చెప్తున్న మరోపక్క సంవత్సరాలు గడుస్తున్నా.. ప్రభుత్వాలు మా రుతున్న నేటి వరకు గ్రామీణ ప్రాంతాల ప్రధాన రహదారులు బీటీ రోడ్లుగా మారడం లేదు. స్వాతంత్ర్యం రాక ముందు నుంచి తమ గ్రామాల రోడ్లు మట్టి రోడ్లు గానే ఉన్నాయని నేటి వరకు బీటీ రోడ్డుగా మారటం లేదని దీంతో గ్రామీణ ప్రాంత రోడ్లు గుంతల మయంగా మారి రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని వాహనదారులు, పాదచారులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని చిన్న పొర్ల గ్రామం నుంచి ఎడవెల్లి గ్రామానికి వెళ్లే మట్టి రోడ్డు ఉండడంతో చెరువు కట్ట దగ్గర చెరువు కట్ట దాటిన తర్వాత కొద్ది దూరంలో గుంతలు ఏర్పడ్డాయి. మరోపక్క వర్షాకాలంలో ఈ రోడ్డుపై వెళ్లాలంటే ఇబ్బందికారంగా మారింది. ఎడవెల్లి గ్రామం నుంచి చిన్న పొర్ల గ్రామానికి చదువుల నిమిత్తం నిత్యం విద్యార్థులు పాఠశాలకు రాకపోకలు కొనసా గిస్తుంటారు. ఎడవెల్లి గ్రామం నుంచి నారా యణపేట ఊట్కూర్ తదితర ప్రాంతాలకు వెళ్లాలన్నా చిన్న పొర్ల గ్రామం నుంచి వెళ్లాల్సింది ఉంటుంది. వీటిని దృష్టి లో ఉంచుకొని బీటీ రోడ్డు గా మార్చాలని ఇరు గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఎ ర్గ డ్ పల్లి గ్రామా మట్టి రోడ్డుగా దర్శనమిస్తుంది బీటీ రోడ్డుగా మార్చాలని అనేకసార్లు ప్రజాప్రతినిధులు



అధికారులు దృష్టిని వెళ్లిన ఇప్పటివరకు బీటీ రోడ్డుకు నోచుకోక మట్టి రోడ్డు దర్శనమిస్తుంది.జీర్తలి గ్రామానికి వెళ్లాలంటే మట్టి రోడ్డే దిక్కు. నారా యణపేట జిల్లా కేంద్రానికి దగ్గర్లో ఉన్న వల్లంపల్లి గ్రామ రోడ్డు మట్టి రోడ్డు ఉండడంతో వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. జిల్లా కేంద్రంకు దాదాపు మూడు కిలోమీటర్ల దూరంలోనే ఉన్న వల్లంపల్లి గ్రామ రోడ్డు ఈ విధంగా ఉంటే చివరి గ్రామాల రోడ్లు ఏ మేరకు ఉంటాయో ఇట్టే అర్థం చేసుకోవచ్చని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాలని ఆయా గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆర్టీసీ బస్సు సౌకర్యం కరువు

ఒకపక్క రోడ్లు సరిగా లేక మరోపక్క గ్రామీణ ప్రాంతాల మెయిన్ రోడ్లు మట్టి రోడ్లుగా దర్శనమిస్తున్నాయి.మరోపక్క ఎడవల్లి చిన్న పొర్ల ఎర్గ డ్ పల్లి వల్లంపల్లి కొల్లూర్ నాగిరెడ్డిపల్లి మల్లేపల్లి తదితర గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి. వివిధ పనుల నిమిత్తం నిత్యం ప్రజలు , చదువుల నిమిత్తం విద్యార్థులు నారాయణపేట , మక్తల్ తదితర పట్టణ ప్రాంతాలకు వెళ్తుంటారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రై వేట్ వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బీటీరోడ్లు వేయాలి





రైతుల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

- అలంపూర్ సహకార బ్యాంకులో రూ.50 కోట్ల లావాదేవీలు
- సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి

నవతెలంగాణ - అలంపూర్

రైతుల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని మహబూబ్ నగర్ సహకార కేంద్ర బ్యాంకు జిల్లా చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం అలంపూర్ సహకార బ్యాంకు రూ.50 కోట్ల లావాదేవీలు నిర్వహించినందుకు గాను సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సహకార బ్యాంకుల ద్వారా రైతులు పంట రుణాలను సులభతరంగా పొందవచ్చునని, సహకార బ్యాంకులను రైతుల సద్వినియోగం చేసుకొని, పంట రుణాలతో పాటు ఇతర రుణాలను పొందేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార బ్యాంకు డైరెక్టర్ రంగారెడ్డి,



మహబూబ్ నగర్ డీసీసీబీ బ్యాంకు సీఈవో పురుషోత్తం రావు, అలంపూర్ పీఏసీఎస్ అధ్యక్షులు మోహన్ రెడ్డి, కలుగొట్ల పీఏసీఎస్ అధ్యక్షులు గజేంద్రరెడ్డి, క్యాతూర్ పీఏసీఎస్ అధ్యక్షులు రాఘవ రెడ్డి, సీఈఓ కేశవరెడ్డి, బ్రాంచ్ మేనేజర్ రేణుకమ్మ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీ.. ఇరువురికి గాయాలు

నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా కేంద్రం నుండి పగిడి మర్రి గ్రామానికి వెళ్లే మార్గంలో మాతా మాణికేశ్వరి ఆశ్రమం దగ్గర రెండు ద్విచక్ర వాహనాలు ఎదురు ఎదురుగా వచ్చి ఢీకొనడంతో పలువురికి గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నూతన సంవత్సరం 2025 ను పురస్కరించుకొని బొంగుల బట్టిలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు మద్యం సేవించి ఒకే వాహనంపై ముగ్గురు వెళుతున్న క్రమంలో ఎదురుగా వస్తున్న పగిడిమారి గ్రామానికి చెందిన మాలే వెంకటయ్య ద్విచక్ర



వాహనాన్ని ఢీకొట్టారు. అటువైపు వెళుతున్న బీకేఎస్ గ్రామ అధ్యక్షులు నాగార్జున ఈ సంఘటనను చూసిన వెంటనే 108 అంబులెన్స్ కు ఫోన్ చేయడంతో అంబులెన్స్ రావడంతో లో పేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. దీంతో వాహనంపై ఉన్న అందరికీ గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మాలే వెంకటయ్య కాలు చెయ్యి విరిగినట్లు సమాచారం.



హెచ్‌ఎంపై దాడికి పాల్పడిన వారిపై.. చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- ప్రజా సంఘాల డిమాండ్



నవతెలంగాణ - నారాయణపేట

రంగారెడ్డి జిల్లాలో తుక్కు గూడ పాటశాల ప్రధానోపాధ్యాయులు పై దాడి చేసి అవమాన పర్చిన మతోన్మాదులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, ఏఐఏడబ్ల్యూయు - సీఐటీయూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ మట్లాడుతూ అయ్యప్ప స్వాముల ముసుగులో ప్రధానోపాధ్యాయుడిని అవమానపర్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల వేదిక జిల్లా కార్యదర్శి కాశప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు శివకుమార్, పెంటప్ప,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పవన్, నాయకులు మల్లేష్, మున్సిపల్ యూనియన్ నాయ కులు సాయిలు బుగ్గప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలకు లక్ష రూపాయల విరాళం



నవతెలంగాణ-అలంపూర్

జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలకు హైదరాబాద్‌కు చెందిన బాలాజీ ప్రవీణ్ సింగ్, శ్వేత తేజ్ దంపతులు బుధవారం లక్ష రూపాయల చెక్కును ఆలయ కార్యనిర్వహణాధికారి పురేందర్ కుమార్‌కు విరాళంగా అందజేశారు. విరాళం అందజేసిన దాతలకు పురేందర్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్.బాలరాజ్‌కు గ్రూప్-4 ఉద్యోగం

నవతెలంగాణ - మరికల్



ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్-4లో మరికల్ మండలం ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన ఎస్.బాలరాజ్ ఉద్యోగం సాధించాడు. ప్రభుత్వ ఉద్యోగం రావడంతో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఎస్.బాలరాజుకు మరికల్ గ్రామానికి చెందిన జంగిడి రవి కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. పేద కుటుంబంలో పుట్టిన బాలరాజ్ పట్టుదలతో చదివి గ్రూప్-4 లో ప్రభుత్వ ఉద్యోగం సంపాధించాడన్నారు. గ్రామస్తులు ఎస్.బాలరాజును అభినందించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ పురపాలక శాఖ లో జూనియర్ అసిస్టెంట్ తనకు గ్రూప్-4 లో ఉద్యోగం రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ ఉద్యోగం చేసుకుంటూనే గ్రూప్-1, 2 లకు ప్రిపేర్ అవుతానని ఆయన పేర్కొన్నారు.

కనకాభిషేకం డబ్బులను.. దక్కించుకున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్

నవతెలంగాణ - మక్తల్



మక్తల్ పట్టణంలో బుధవారం జరిగిన అయ్యప్ప స్వామి మహా పూజ సందర్భంగా నిర్వహించిన కనక అభిషేకం డబ్బులను రూ. 516000 అక్షరాల ఐదు లక్షల పదహారువేలకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పీ. నరసింహ గౌడ్ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వారిని గురు స్వాములు అశోక్ గౌడ్ , టీ. అనిల్ గణేషు రవికుమార్ నీల గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు . అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వామి జన్మదినాన్ని పురస్కరించుకొని భక్తులకు అన్నదానాన్ని నిర్వహించడం పట్ల అయ్యప్ప స్వాములు వారికి ప్రత్యేకంగా అభినందించారు.